# సంఘానికి సంకెళ్ళు



షణ్ముఖశ్రీ

**"ఆనాడు తప్పని పరిస్థితుల్లో ఆ రాత్రి అతనితోపాటే బెడ్ రూమ్‌లో పడుకోవాల్సి వచ్చింది. తప్పించుకొనే అవకాశం ఏమాత్రం కలగలేదు. నా ప్రయత్నం ఫలించలేదు. అతనిదే పై చెయ్యి అయింది. రేప్ జరిగిపోయింది. రేపేం చేయాలా? అన్నదే నా ప్రశ్న."**

"రేపో గీపో! అలాగేనా చెప్పేది. నీకు సిగ్గేయడం లేదూ! ఆడదానివి కదూ!"

"సిగ్గు ఆడవాళ్ళకేనా? సిగ్గంటే నీకు తెల్సా!"

"ఛీ! ఛీ! విప్పి చెప్పాలా?"

"అక్కర్లేదు. చెప్పేది విను."

"వినాల్సిందేనా?"

"వినాలి మరి. తప్పదు. ఇన్నాళ్ళూ నా కోసమే తిరిగినవాడివి. నీకు తెలియడం చాలా అవసరం."

"ఏమిటది?"

"శీలం కోల్పోయిన ఆడదాన్ని ప్రాణంలేని శిలాప్రతిమలా చూసే ఈ సంఘానికి, ఐ మీన్ ఆడదాన్ని అందుకోసమే వాడుకొనే ఈ సంఘానికి సంకెళ్ళు వేసే సాహసం నీకుందా అని... అహ!.. ఉందా అని."

"ఏమిట్నువ్వనేది?"

"పతితనయిపోయానుగా! పవిత్రతను కోల్పోయానుగా!"

"నేను ఇప్పటికీ నమ్మలేను. నువ్వు పతితవుకావు. నా ప్రేమ పుష్పానివి. నా మనోరథానివి. ముమ్మాటికీ అదంతా అబద్ధం. నన్ను పరీక్షించాలని ఏదో నాటకం ఆడుతున్నావ్."

"అవును నమ్మలేవు. జలజలపారే జలపాతాన్ని, నవనవలాడే పారిజాతాన్ని అందరూ అందమైనవే అని అనుకుంటారు. కొన్ని సందర్భాల్లో వాటిల్లో కూడా కలుషితాలు చేరుతుంటాయ్. వాటిని ఎవరు గమనించగలరు?"

"అంతేనంటావా? నమ్మమంటావా? నిజమేనంటావా?"

"నిజం దాచాల్సిన స్వార్థం. అబద్ధం ఆడాల్సిన అవసరం నాకు లేవు."

"ఆ రాత్రేనా! మరి కొన్ని రాత్రులు కూడానా!"

"కులటలు మాత్రమే అలా గడుపుతారు."

"ఒకసారి కళ్ళు మూసుకొని, ఒళ్ళు అప్పగించిన ఆడది. మళ్ళీ మళ్ళీ అలా చెయ్యదని గ్యారంటీ ఏమిటి?"

"అలా చెయ్యడాన్ని బలాదూర్ అంటారు. బరితెగించింది అంటారు. కానీ నా విషయం అలాకాదు బలాత్కరింపడినదాన్ని." ఇలాంటి వన్నీ పూర్తిగా తెలుసుకున్న తరువాతనే ఒక నిర్ణయానికి రావడం మంచిది. అయితే నీకు తెలుసు. సవర్ణంలోని తల్లి తండ్రులకు పుట్టి, సువర్ణంలా పెరిగి సౌశీల్యాన్ని ఆరాధిస్తూ వస్తున్నదాన్ని. అకస్మాత్తుగా నా బతుకిలా అవుతుందని ఊహించలేక పోయాను." కన్నీళ్ళు వేగంగా వచ్చాయి.

"అయిపోయిందానికి ఏడ్చి ఏం లాభం? ఊరుకో!"

"ఊరుకున్నా పతితనే, ఊరుకోకపోయినా పతితనేగా!"

"మాటిమాటికీ పతితనంటావెందుకు?"

'నువ్వు మాత్రం పతితుడవుకావా?"

"నేనా?"

"మగాడినన్న ధీమానా!"

"సుధారాణీ!" బిగ్గరగా అరిచాడతను.

"మిస్టర్ మధుపాదం" అతనికన్నా బిగ్గరగా అరిచిందామె.

"నా గురించి నీకేం తెల్సు." సూటిగా ఆమె కళ్ళలోకి చూస్తూ అడిగాడు మధుపాదం.

"నీకన్నా ఎక్కువే తెల్సు." గంభీరంగా అంది సుధారాణి.

"చెప్పరాదూ!" హేళన ధ్వనించింది అతని స్వరంలో.

"నీ కులమేమిటో నువ్వు చెప్పగలవా?"

"ఈ గోల చాలక, ఇప్పుడా గోలకూడా ఎందుకు?" కోపంగా చూశాడతను.

"ఇదెంత అవసరమో నీకు, నాకు అదీ అంత అవసరమే" మరింత కోపంగా చూసిందామె.

"ఏమిటో ఆ అవసరం?"

"నేను రేప్ చేయబడ్డానని తెలిసికూడా జాలిపడలేదు. పైగా ఎలర్జీ పుట్టేలాగా మాట్లాడుతున్నావు. నీకే కాదులే, నాలాంటి వాళ్ళను చూస్తే ఈ జగత్తుకంతా ఎలర్జీయే. ఎయిడ్స్ రోగికన్నా హీనంగా చూస్తారు. కులం అఖ్ఖర్లేదంటున్న ఈ సంఘానికి శీలం మాత్రం ఎందుకు? కులానికీ శీలానికీ తేడా ఏమిటో చెప్పగలదా ఈ సంఘం. గుండెలేని ఈ సంఘానికి మెదడు మాత్రం ఎందుకు? నీ తల్లి తండ్రులు చేసుకున్నది వర్ణాంతర వివాహమైనప్పుడు, నీ కులమేమిటో నీకెలా తెలుస్తుంది? నా శీలం నీకు ముఖ్యమైనప్పుడు, నీ కులం మాత్రం నాకు ముఖ్యం కాదా?" నిండుగా ఓసారి ఊపిరి పీల్చుకొని, నిదానంగా వదిలింది సుధారాణి. ఎలాగైనా అతనికి తనమీద అలివిగాని అసహ్యం కలిగించాలన్నదే ఆమె నిశ్చయం. అందుకే అతన్ని అన్ని విధాలుగా రెచ్చగొడుతోంది. ఇలా ప్రవర్తించడంలో ఆమె ఆంతర్యం వేరు. నోరు మెదపలేని మధుపాదం బయటకు వెళ్ళి తన కారెక్కాడు. అతని కారు కదలగానే, కారు మేఘాలవేపు దృష్టిసారించింది సుధా రాణి.

* * *

మధుపాదం తండ్రి ధర్మారావు, తల్లి మేరీమాలా మంచి స్థితిమంతులు. అతనికి ఉద్యోగం చేయాల్సిన అవసరం లేదు. అయినా ఏదో కాలక్షేపం కోసం వ్యాపారం చేస్తున్నాడు. సుధారాణి మాటలతో చకితుడైన మధుపాదం ఒంటరిగా ఆలోచిస్తూ తన గదిలో పడుకున్నాడు. సుధారాణి మాటల్లో నిజాయితీ కనబడింది. ఆమె అన్న ప్రతి మాటలోనూ అంతరార్థం అతని నరనరాల్ని కదిలిస్తోంది. తను ఇంతసేపు మాట్లాడి ఆమెను రేప్ చేసిన స్కౌండ్రల్ ఎవరో తెలుసుకోవడం మర్చిపోయాడు. సంభాషణ ఆ దిశగా అసలు సాగనివ్వనిదే? తనేం మాట్లాడగలడు? పెళ్ళికి ముందే ఒకరి విషయాలు ఒకరికి తెలిసి, ఒక అవగాహనకు రావడం జీవితంలో ఎవరికైనా


## కథలు రాయాలని వుందా?

**నూతన కథారచయిత(త్రు)లకు చక్కని అవకాశం. రచయితగా మీ ప్రతిభా పాటవాన్ని పెంపొందించుకోండి.**
**ఉత్తమ కథకు రూ. 250/- బహుమతి.**

క్రింద ఇచ్చిన అంశం ఆధారంగా, రెండు లేదా మూడు అరఠావులకు (ఒకవైపున) మించకుండా చక్కని కథను రాసి పంపించండి. కథ ఎటువంటి పరిస్థితులలోనూ మూడు అరఠావులకు మించరాదు. కథ స్వయంగా ఊహించి రాయాలి, లేదా ఏదైనా వార్తాపత్రికలోని 'వార్త' ఆధారంగా కూడా కథను అల్లవచ్చు.

ఇంతకుముందు ప్రచురించిన కథలను అనుకరించడం, కాపీ కొట్టడం చేయకూడదు! కథతోపాటు రచన నా స్వంతమేనన్న హామీ పత్రం జతపర్చాలి.

మీరు రాసే కథ మొదటిపేజీ లేదా చివరిపేజీ వెనక మీ పూర్తి చిరునామా (పోస్టల్ అడ్రస్) రాయడం మరవరాదు.

సెలక్టుకాని రచనలు తిప్పి పంపడం జరగదు. ఈ పత్రిక విడుదలయిన వారంలోగా కథ మాకు అందేలా పంపాలి.

మాకు వచ్చిన కథల్లో వారానికి ఒక ఉత్తమకథను ఎన్నిక చేసి ప్రియదత్త వారపత్రికలో ప్రచురిస్తాము.

ఈ ప్రచురించిన కథకు రూ. 250/- పారితోషికంగా

**ప్రముఖ వాస్తుశాస్త్ర నిపుణులు, స్వర్ణకంకణ గ్రహీత, వృక్షమిత్ర, గృహసంస్కర్త**
**శ్రీ గౌరు తిరుపతిరెడ్డిగారు ఎం.ఓ.ద్వారా రచయితకు అందజేస్తారు.**

వారం వారం ఇటువంటి రచన ఒకటి ప్రచురించడం జరుగుతుంది. మీ కథను 'అభ్యుదయం' శీర్షికకు ఎడిటర్ ప్రియదత్త సచిత్రవారపత్రిక, 103/1, లజ్ చర్చి రోడ్, మైలాపూర్, చెన్నై - 600 004 చిరునామాకు పంపాలి. కవరుమీద 'అభ్యుదయం శీర్షికకు అని రాయడం మరవకండి.

– ఎడిటర్

**'బ్రతుకు బుగ్గిచేసిన సారా'** అన్న అంశం ప్రాతిపదికగా రచన చేయాలి.

మంచిదే. ఆమె ఎలాంటిదైనా, ఎలాగైనా ఒప్పించి ఆమెనే చేసుకోవాలనుకుంటున్నాడు. ఆమె అందానికి పూర్తిగా లోబడిపోయాడు. నిర్మోహమాటంగా మాట్లాడిన ఆమె తీరు అతన్ని ఆకట్టుకుంది. తనకు జరిగిన అన్యాయానికి చలించిపోయి అలా మాట్లాడుతోందే కానీ, తనంటే ఇష్టంలేక కాదు అని అనుకోసాగాడు.

"పాదం ఇంకా పడుకోలేదా! తలుపుతీసే ఉంటేను వచ్చా!" అంటూ లోపలికి వచ్చింది మేరీమాలా.

"ఆ! అవు.. అవును. మమ్మీ. నిద్ర రాలేదు. మమ్మీ... నేను చెప్పేది వింటావా?" లాలనగా అడిగాడు మధుపాదం.

"వాటేసిల్లీ క్వశ్చన్? పిల్లల మాట వినని తలిదండ్రులు ఈ రోజుల్లో కూడా ఉన్నారంటావా? ఉంటే ప్రశాంతంగా బతగ్గలరా? ఏమిటో చెప్పు." అంది మేరీమాలా మామూలుగానే.

"నేనూ, సుధారాణి అనే అమ్మాయి మనసుపడ్డాం. పెళ్ళిచేసుకోవాలనుకుంటున్నాం." టక్కున చెప్పి ఊరుకున్నాడు.

"ఇంతేనా? నేనింకేమిటో అనుకున్నాను. వెరీ గ్లాడ్. సేమ్ యాజ్ మైకేస్. నేను కూడా మీ డాడీని లౌ చేసి మ్యారేజ్ చేసుకున్నాను. నీకా విషయం చాలాసార్లు ఇద్దరం చెప్పాం. నో ఫియర్. ప్రొసీడ్. లవ్వు మానవ సహజ గుణం. వాన్ని కాదనే హక్కు ఎవరికీ లేదు. యూకెన్ మ్యారీ హర్. డోన్ట్ వర్రీ." అంది పొంగిపోతూ.

ఈ మాటలు అంతకు ముందునుంచే వింటూనే బయటనుంచి వచ్చిన ధర్మారావుగారు అక్కడే ఆగిపోయారు.

"డాడీ ఒప్పుకుంటారా?" సందేహంగా అడిగాడు మధుపాదం.

"ఇంటర్ క్యాస్టు మ్యారేజ్ చేసుకున్న మాలాంటి ఎడ్వాన్సుడు థాట్స్ అంటే అభ్యుదయ భావాలున్న వాళ్ళెవరూ, నీ వెడ్డింగ్‌కు అడ్డుచెప్పరు. చెప్పలేరు బాబు. ఈ ఇంటర్ క్యాస్టు మ్యారేజస్ వల్ల ఇంటర్‌నేషనల్ ఫేమ్ అండ్ నేమ్ రావడమే కాకుండా, కొన్నాళ్ళకు మన ఇండియాలో అన్ని వర్ణాలూ కలిసిపోయి, చక్కని ఇంద్రధనుస్సు ఏర్పడుతుంది. అప్పుడు ఆ రెయిన్‌బో సుందర దృశ్యాన్ని చూస్తూ ట్విస్టు చేయాలని ఉంది." అంది మేరీమాలా ఉత్సాహంగా. ఆమెకు ఇంటర్ క్యాస్టు మ్యారేజస్‌ను తలుచుకున్నప్పుడల్లా, ఇంటరెస్టు టాపిక్‌పై, రెస్టులెస్సుగా మాట్లాడడం అలవాటు.

"ఏమిటోయ్. పడుకునే టైములో ట్విస్టేమిటో!" అంటూ అంతా విన్నాకూడా ఏమీ

**రావ్ బహదూర్ ఆదెళ్ల రంగనాయకులు నాయుడు,**

**ఆదెళ్ళ శ్రీరామమూర్తి నాయుడు**

**మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్,**

# ప్రియదత్త

**సకుటుంబ సచిత్ర వారపత్రికతో కలిసి**

**సంయుక్తంగా నిర్వహించిన ఉత్తమ కథల**

**పోటీ ఫలితాలు వచ్చే వారం చూడండి.**

ఎరగనట్టే వచ్చి ఆమె పక్కన కూర్చున్నారు ధర్మారావు గారు.

మేరీమాలా ఓ నాడు ధర్మారావుగార్ని మెరీనా బీచ్‌లో కలిసింది. ప్రేమ అంకురించింది. శరీరాలు పులకించి ఏకమయ్యాయి. కులమతాల ఘోషకానీ, పెద్దవాళ్ళ భాషగానీ పట్టించుకోలేదు. తనవాళ్ళు కాదంటున్నా, ఆమెకు అన్యాయం చేయడం ఇష్టం లేక ఆమెనే వివాహం చేసుకున్నాడు. మధుపాదం పుట్టిన తరువాత ఆయన తండ్రి, మనవణ్ణి చూడ్డానికి కూడా రాలేదు. ధర్మారావు కుటుంబీకులందరూ ఈయన్ను మరోమనిషిగా చూశారు. అప్పట్నుంచీ తను ఎంత పొరపాటు చేశానేమోనని బాధపడుతుండేవారు. నిజానికి ఆయనకు కూడా ఆ వివాహం అంత ఇష్టం లేదు. తన తొందరపాటు ఫలితంగా చేసుకోవాల్సి వచ్చిందని పదే పదే అనుకుంటుంటారు. కొడుకు పుట్టినప్పట్నుంచీ మేరీమాలా, ధర్మారావుల మధ్య మనస్పర్థలు పెరిగాయి. ఎందుకంటే ధర్మారావు గారి తాలూకు వాళ్లెవరూ ఒక్కసారి కూడా వీళ్ళింటికి రాలేదు. కానీ మేరీమాలాకు సంబంధించిన బంధువులంతా చీటికీమాటికీ వచ్చిపోతూనే ఉన్నారు. ఇది ఆయనకు తలనొప్పిగా అనిపిస్తుండేది. పిల్లవాడి పేరు విషయంలో కూడా ఇద్దరూ పట్టుదలగా వున్నారు. ఏసుపాదం అని పెడదామని ఆమె, మధుసూదనరావు అని పెడదామని ఆయన తీవ్రంగా వాదించుకున్నారు కొన్నాళ్ళు. చివరకు ఒక మధ్యవర్తి ద్వారా రెండు పేర్లూ కలిపి మధుపాదంగా పెట్టుకున్నారు. అలా ఇప్పటివరకూ పంతాలూ పట్టింపులతోనే వాళ్ళ సంసారం సాగిపోతోంది. లోపలికి రాగానే ఇదంతా ఆయనకు లీలగా తోచింది కళ్ళముందు. మళ్ళీ తన కొడుకు కూడా తనలానే ఏ తప్పటడుగు వేసినా తప్పేదేముంది అనుకున్నాడు. తల్లి తండ్రుల భావాలే పిల్లల బాటలు కదా! అని కూడా అనుకున్నాడు.

"ఏం లేదండీ! మీలాగే మీ సుపుత్రుడు కూడా ఎవర్నో ప్రేమించాడు. మీలాగా మీ వాణ్ణికూడా పెళ్ళిచేసుకోమంటున్నా!" అంది మేరీమాలా.

తన బంధువుల వైపునుంచి ఎవరూ వచ్చి పిల్లనిస్తామనరు గనక క్షణమాలోచించి "సరే అలాగే! నువ్వు సిగ్నల్ ఇచ్చాక రైలు కదిలినట్టే." అన్నాడు ధర్మారావుగారు అంతకన్నా గత్యంతరం లేదనుకొని.

అంతవరకు అంతా సవ్యంగానే ఉన్నట్లు భావించాడు మధుపాదం ఇక ఇప్పుడే 'మంటావ్ అనుకుంటూ, ఎప్పటికైనా చెప్పక తప్పదు కదా! అని ఒకటికి రెండుసార్లు మథనపడి చెప్పడానికే నిర్ణయించుకున్నాడు.

"ఆమె పతితట!" గొణుగుతున్నట్లుగానే మెల్లగా విషయం బయటపెట్టాడు మధుపాదం.

ధర్మారావుగారూ, మేరీ మాలా ఒకరినొకరు రకరకాల భావ ప్రకటనలతో చూసుకున్నారు క్షణకాలం.

నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ "మధూ! మనవి విశాల భావాలు! కులమతాల కేమాత్రం ప్రాధాన్యమివ్వని మనం, ప్రేమకు మాత్రమే పట్టం కట్టే మనం, ప్రేమను మాత్రమే పవిత్రంగా చూసే మనం, ఆ శీలాన్ని అంతగా పట్టించుకోనక్కర్లేదనుకుంటాను. ఎందుకంటే ఎవరూ కావాలని శీలాన్ని పోగొట్టుకోరు కదా! ఏ కిరాతకుల పనో అది. వాళ్ళను శిక్షించాల్సిపోయి, శీలం కోల్పోయావంటూ ఆడదాన్ని ఏడిపించటం బాధించడం పెద్ద నేరం.

ఇలాంటి స్త్రీలను ఆదుకోవడం మానవత్వం అనిపించుకుంటుంది. పవిత్ర ప్రేమకు కావాల్సింది త్యాగంతో కూడిన మనసు. శరీరానికి కావాల్సింది భోగంతో కూడిన వయసు. అంతే" అన్నాడు గంభీరంగా ధర్మారావుగారు.

"ఎంత చక్కగా చెప్పారండీ! నాకిప్పుడు మీరు నిజంగా నచ్చారు. మీ డాడీ బ్లెసింగ్స్ కూడా అందాయి. మన కోసం మనం బతకడం స్వార్థం. ఇతరులకు చేయూతనిచ్చి బతకడం పరమార్థం. తెల్సిందిగా పాదం. గో ఎహెడ్" అంది మేరీమాలా తృప్తిగా.

"థ్యాంక్యూ మమ్మీ! థ్యాంక్యూ డాడీ!" అంటూ పడుకోబోతున్న మధుపాదాన్ని వదలి వాళ్ళిద్దరూ వాళ్ళగదిలోకి వెళ్ళారు. తన సమస్య ఇంత సులువుగా పరిష్కరింబడుతుందని ఊహించుకోని మధుపాదం ఆనందంతో ఉక్కిరి బిక్కిరయి, దుప్పటి నిండా ముసుగుదన్ని ఊపిరి పీల్చుకున్నాడు.

* * *

"అరే! సుధారాణీ నువ్వా! పెళ్ళయిందా? ఎక్కడుంటున్నారు? ఎలా ఉన్నావ్?" అంటూ వెంటవెంటనే అడిగిందామె బట్టలషాపులోంచి బయటకు వస్తూ.

"ఓ శశిరేఖా! బాగున్నావా? ఎన్నాళ్ళకెన్నాళ్ళకు. నీ పెళ్ళయ్యాక నిన్ను చూడ్డమే పడలేదు. మీవారేం చేస్తుంటారు? ఒక బారసాల అన్నా చేసుకున్నారా?" కుతూహలంగా అడిగింది. ఆమె మెళ్ళోని మంగళ సూత్రాలూ, నల్లపూసలూ చూస్తూ పెళ్ళయిందనే ఊహించి.

"మావారు బ్యాంక్‌లో అసిస్టెంట్ మేనేజర్. ఈ ఊరు ట్రాన్స్‌ఫర్ అయింది. నువ్వెక్కడు న్నావ్ ఇన్నాళ్ళు తెలీలేదు. అందుకే పెళ్ళికి పిలవలేకపోయాను. పెళ్ళయి ఏడాదేగా. బారసాలదాకా ఇప్పుడే రాదలుచుకోలేదులే." అంది శశిరేఖ.


"అంతా ప్లానింగ్ అన్నమాట!" అంది సుధారాణి.

"ఇంతకూ నీ ప్లానింగ్ ఏమిటో చెప్పు" అంది శశిరేఖ.

"ప్లానింగా పాడా! ఎలాగోలా బి.ఏ అయిందనిపించాను. నీకు తెలియనిదేముంది నాకన్నీ కుటుంబ సమస్యలేగా. అప్పట్లోనే మా అమ్మా పోయిన విషయం నీకు తెలుసు. మా నాన్న గార్కి ఇక ఆ ఊళ్లో ఉండ బుద్ధి కాలేదు. ఈ ఊరు ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నారు. ఇక్కడే రిటైరయినారు. దీనికి తోడు పక్షవాతం. తమ్ముడు ఇంటర్ చదువుతున్నాడు. నేను ఉద్యోగం కోసం ట్రై చేస్తున్నాను. ఇంకా ఎక్కడా దొరకలేదు. ఓ రకంగా చెప్పాలంటే ఆర్థికంగా నలిగిపోతున్నాననుకో." అంది సుధారాణి.

సుధారాణి మాటలకు శశిరేఖ మనసు చలించింది. ఇద్దరూ చిన్ననాటి స్నేహితులు. ఎలాగైనా ఆమెకు సాయం చేయాలన్న సంకల్పం కలిగింది శశిరేఖకు.

"నీ బాధ నాకర్థమైందే. ఒకసారి మా ఇంటికి రా!" అంటూ అడ్రసు చెప్పి వెళ్ళిపోయింది శశిరేఖ.



## 'గర్ల్‌ఫ్రెండ్'పై గందరగోళం

కరణ్ రాజ్దన్ 'గర్ల్‌ఫ్రెండ్' అసభ్యంగా ఉందంటూ శివసేన వాళ్లు దేశంలోని పలుచోట్ల ఆ సినిమా రీళ్ళని తగులబెట్టి నానా గొడవ చేశారట! యథార్థ గాథనే తెరకెక్కించామని ఆ సినిమా నిర్మాత, దర్శకులు చెబుతున్నా, ప్రేక్షకులను వక్రమార్గంలో నడిపేదిగా ఉందంటూ శివసేన వాళ్ళు వీరంగం వేస్తున్నారు. ఎన్ని అవాంతరాలెదురైనా, ఆ సినిమా ఆపేది లేదంటూ గర్ల్‌ఫ్రెండ్ నిర్మాత కుండ బద్దలు కొట్టి చెబుతున్నాడు. అయితే కథ సంగతేమో కానీ చివరి నిముషం వరకూ అమృతా అరోరా, ఈషాకొప్పీకర్ సౌందర్యారాధకులని కుర్చీలోంచి లేవనీయరన్నది ఇక్కడ మనం చెప్పుకోవాల్సిన అంశం! విశృంఖలత్వంగా ఉండే ఇద్దరు మహిళల కథాంశమే ఈ సినిమా అని, ఇందులో ఎవరూ వ్యతిరేకించాల్సిన అంశాలు లేవని సినిమా యూనిట్ చెబుతోంది.

ఆమె అదృష్టానికి మురిసిపోయింది సుధారాణి.

* * *

ఆ మర్నాడే శశిరేఖ ఇంటికి వెళ్ళింది సుధారాణి. ఆమె తన భర్త శ్రీనివాస్‌ను పరిచయం చేసింది. అతను ఆమె వ్యధను విని ఎలాగైనా ట్రైచేసి తమ బ్యాంకులోనే ఉద్యోగం ఇప్పిస్తానని మాట ఇచ్చాడు. ఆ దంపతుల బలవంతం మీద ఆ రాత్రి అక్కడే భోజనం చేసి వెళ్ళింది సుధారాణి. ఇంటికి వెళ్ళగానే తన కోసమే ఎదురుచూస్తున్న తన తండ్రి పురుషోత్తంగార్కి తనకు త్వరలోనే ఉద్యోగం రాగలదని జరిగిన విషయం చెప్పింది. పక్షవాతం వలన మాట పడిపోయిన ఆయన, తన కూతురికి రాబోయే మంచి రోజుల్ని తలచుకొని మూగగా నవ్వాడు.

కొన్నాళ్ళు గడిచిన తర్వాత, శ్రీనివాస్ తన మాట ప్రకారమే తన బ్యాంకులో సుధారాణికి ఉద్యోగం ఇప్పించాడు. ఆమె తన స్నేహితురాలు శశిరేఖకూ, శ్రీనివాస్‌కు మనసారా కృతజ్ఞతలు తెలియజేసింది. ఆనాటి నుంచీ జీవితం సాఫీగా సాగిపోతున్నట్లనిపించింది. తమ్ముడి చదువుకు డబ్బు పంపిస్తూ, తండ్రికి సరైన వైద్యం చేయిస్తూ, ఉద్యోగ నిర్వహణలో మంచిపేరు తెచ్చుకుంటూ, కాలక్షేపం చేస్తోంది. ఈ మధ్యకాలంలోనే తరచూ తన వ్యాపార నిమిత్తం బ్యాంకు లావాదేవీలకోసం వస్తూ పోతుండే మధుపాదంతో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం క్రమేపి ఒకరినొకరూ కలుసుకోలేకుండా ఉండలేనంతగా స్థిర పడింది. అప్పటినుంచే రోజూ ఏదో టైములో కలుసుకుంటూ ఒకరి కుటుంబాన్ని గురించి ఒకరు తెలుసుకోసాగారు. అనుక్షణం ప్రకృతిని వర్ణిస్తూ, ప్రణయాన్ని విస్తరించుకుంటూ ఒకరినొకరు విశ్వాసంలోకి తీసుకుంటున్నారు.

రోజులు గడుస్తున్న కొద్దీ పురుషోత్తం గారి వ్యాధి బాగా ముదిరిపోసాగింది. ఆ సమయంలో కూడా మధుపాదం ఇంటికి వచ్చి, సుధారాణికి కావాల్సిన సహాయం చేయసాగాడు. అది వారిద్దరి మధ్యా అవగాహనకూ, అనురాగానికీ మరికొంత ఊపిరి పోసింది.

అన్ని రోజులూ, ఆనందంగా ఉండవ్. మనసులన్నీ హాయిగా ఉండవ్. మమతల వెనకాలే వెతలు కూడా వెన్ను తట్టుతుంటాయ్.

శ్రీనివాస్ రెండు రోజులుగా బ్యాంక్‌కు

# పుస్తకాలు

**ప్రగతి నవ్వింది** (కథల సంపుటి)
**రచయిత : 'ఉష'**
కట్టా వేంకటేశ్వరరావు,
**ప్రతులకు** : 'ఉష'
కట్టా వేంకటేశ్వరరావు, బి.ఎ.,
కో-ఆపరేటివ్ సబ్ రిజిస్ట్రార్,
డోర్.నెం.5-58-20, 3 వ లైను,
కోబాల్డు పేట, గుంటూరు 522 006.
**వెల** : రూ. 30/-
**పేజీలు** : 29

కథ అనేది సామాజిక స్పృహతో రోజువారీ జీవితంలో జరిగిన సంఘటనలతో హృద్యంగా చిత్రించటంలో ఉంటుంది రచయిత ప్రతిభ. శ్రీ "ఉష"గారు ఆ విషయంలో కొంతమేరకు కృత కృత్యులయ్యారనే చెప్పవచ్చు. ఆయన ఈ కథల సంపుటిలో ఓ ఏడు కథలు ఇచ్చారు. అన్ని కథలూ చాలా చక్కగా చక్కని శైలితో రచించారు.

ఆఫీసు గుమాస్తాలలో ఉండే ఆలోచనా వైవిధ్యంతో ఒక స్త్రీ గురించి ఎంత చులకనగా మాట్లాడుతారో "కనకాంబరం" కథలో చెబుతారు. ఆఖరుకు "కనకాంబరం" అనే పేరుగల గుమాస్తా "స్త్రీ" అని హాస్యం మిళితం చేసి రచించారు. రాజకీయవాదులు ఏవిధంగా క్రిందివారిని మెట్లుగా చేసుకుని పైకి వస్తారో అన్యాయంగా క్రిందివారు ఎలా నలిగిపోతారో ఈ సంపుటికి మకుటంగా పెట్టిన "ప్రగతి నవ్వింది" కథలో చెప్పారు. సోదరిగా భావిస్తున్న సుమిత్ర సుధీర్‌ను ప్రియుడుగా భావించే కథ "నీడలు - నిజాలు".

ఉద్యోగస్తులు నిరుద్యోగస్తులు వారి సంఘర్షణ 'నవ్వు' కథలో చిత్రించారు. నిరుద్యోగి పడే ఆరాటాలు ఒక ఉద్యోగి చావుబ్రతుకుల్లో ఉంటే తోటి ఉద్యోగులు సానుభూతి చూపకపోగా ఏవిధంగా తమ స్వార్థంతో ఆలోచిస్తారో చిత్రీకరించిన కథ "రాబందుల మధ్య రామచిలుక". పలుకుబడితో జరుగుబాటు ఉన్నవాడు సంపాదించుకున్న ఉద్యోగం ఒక నిరుద్యోగిని ఎలా పొట్టనపెట్టుకున్నది తెలిసిన తర్వాత ఆ ఉన్నవాడి మనోవ్యధ "ముందడుగు" కథలో విషయం. అన్ని కథలూ ఈ విధంగా రాయడం సమీక్షకుడు చేస్తే కథాసంపుటి యొక్క ఆశయం నెరవేరదు కాబట్టి కథా ప్రియులందరూ తప్పక చదవవలసిన సంపుటి ఇది. వారి కథాగారంలో ఉంచుకోవలసిన పుస్తరాజ మిది. చక్కని సంపుటి వెలువరించిన "ఉష" కట్టా వేంకటేశ్వరరావు సర్వదా అభినందనీయులు. పైగా ఇది సరసమైన వెలతో అందించారు.

**– చివుకుల రామేశ్వర్**

రావడం లేదు. కారణం ఆరా తీయగా ఆయన ఆరోగ్యం సరిగా లేదనీ, ఓ నెల రోజులు సెలవు పెట్టాడనీ తెలిసింది సుధారాణికి. వాళ్ళ ఇంటికి వెళ్ళి కూడా కొన్ని నెలలయింది. ఏ మాత్రం తీరిక ఉండడం లేదు. మధుపాదంతో పరిచయం, తండ్రికి సపర్యలూ, ఇంటిచాకిరీ, ఆఫీస్ వర్కు, రెసిడెన్షియల్ కాలేజీ నుంచి వచ్చిన తమ్ముడితో షాపింగ్‌కు వెళ్ళి వాడికి కావాల్సినవి కొని ఇచ్చి, వాడి సెలవులు ముగియగానే వాడ్ని ఊరు పంపించడం వగైరాలతో చాలా బిజీ అయిపోయింది. ఆనాడు ఎలాగైనా సరే వాళ్ళింటికి వెళ్ళాలనుకుంది. సాయంత్రం ఆఫీసు వదలగానే ముందుగా తన ఇంటికే వచ్చి తండ్రికి కావాల్సినవి చూసి, ఇంటి పని పూర్తి చేసుకొని, సుమారు రాత్రి 8 గం॥ల ప్రాంతంలో శశిరేఖ ఇంటికి వెళ్ళింది. ఆ ఇంట్లోని ముందుగదిలో లైట్లన్నీ ఆర్పి ఉన్నాయి. శ్రీనివాస్ ఎక్కడో లోపలగదిలో పడుకొని ఉన్నాడు. కాలింగ్ బెల్ మోగగానే తలుపు తీశాడు. సుధారాణి లోపలకు రాగానే తలుపు గడియపెట్టాడు. "శశిరేఖ ఇంట్లో లేదా? మీ వంట్లో బాగాలేదటగా!" అంది సుధారాణి మామూలు ధోరణిలోనే. లేదన్నట్లుగా తలూపాడే కానీ, ఎక్కడికి వెళ్ళిందీ ఎందుకు వెళ్ళిందీ వివరాలేవీ చెప్పలేదు.

"ఎక్కడికెళ్ళింది? ఎప్పుడొస్తుంది?" మళ్ళీ అడిగింది.

"కూర్చోండి!" అంటూ అక్కడున్న కుర్చీ చూపించాడు. ఆమె కూర్చొంది. అతను బెడ్ మీద పడుకొని, సిగరెట్ వెలిగించాడు.

"ఇంతకూ మా ఫ్రెండ్ శశిరేఖ విషయం చెప్పనేలేదు." మళ్ళీ అడిగింది. అతని ఎదుట ఒంటరిగా కూర్చోడానికి ఇబ్బందిగా ఫీలవుతూ.

"మీ నాన్నగారికి ఎలావుంది?" ఆ విషయాన్ని దాటవేస్తూ అడిగాడు.

"మామూలేనండీ! ఏదో పెద్దతనం." అంది ఇక అక్కడ అట్టేసేపు ఉండటం బాగోదని వెళ్దామనుకుంటూ కుర్చీలోంచి లేస్తూ.

"ఏంటి అప్పుడే లేచారు. వెళ్దామనుకుంటున్నారా? ఉండండి కొంచెం టీ తాగి వెళ్దురుగాని" అంటూ ఫ్లాస్కులోని టీని కప్పులో పోసి ఇవ్వడానికన్నట్లు బెడ్ మీంచి లేచాడు. మర్యాదను చూపిస్తూ.

"ఏమొద్దండీ థ్యాంక్సు. మీకు బాగోలేదని ఆఫీసులో అనుకుంటుంటే చూసి పోదామని వచ్చాను. అంతే." అంది శశిరేఖ విషయం చెప్పడేమిటా అనుకుంటూ, మళ్ళీ అడగటానికి సంకోచిస్తూ.

"అయామ్ ఆల్‌రైట్. కొద్ది సేపు ఉండండి. హోటల్‌నుంచి క్యారియర్ తేవడానికి వెళ్ళాడు వాచ్‌మన్. భోంచేసి వెళ్దురుగాని." అంటూ ఆమె కళ్ళలోకి అదోలా చూశాడు. ఆ చూపుతో ఆమె కొంచెం కంపించింది.

"నాకు ఉద్యోగం ఇప్పించి మా కుటుంబాన్ని ఆదుకున్న మీరు నిజంగా మా అన్నలాంటి వారు. మా నాన్నగారు నేరాందే భోంచేయరు. శశిరేఖ వస్తే చెప్పండి. నే వచ్చి వెళ్ళానని. పొద్దుపోయింది. వెళ్ళొస్తానండీ. నమస్కారం" అంది అన్నగారు అన్నగారు అన్న పదప్రయోగం, అతనిలోని దురభిప్రాయాన్ని దూరం చేస్తుందేమోననుకొని.

కామానికి కామన్ సెన్స్ ఉండదన్న విషయం ఆమెకు అప్పట్లో వెంటనే అర్థం కాలేదు. అప్పటికే సుధారాణీ యౌవన బిగువులు, అతని మనసును పూర్తిగా ఆవహించి, శరీరాన్ని పెడదారి పట్టించాయ్.

"ఆదుకున్నారంటూ ఒక్కమాట అని వెళ్తేసరా! రుణం తీర్చుకోనక్కర్లేదా? మీరు రుణం తీర్చుకోవాల్సిన తరుణం ఇదే. మీకు మంచి అవకాశం ఇస్తున్నాను. ఇంకేం మాట్లాడకండి. రండి. కొంచెం కొంచెం తీర్చుకోవాలి. అప్పుడే మీకు బరువు దించుకున్నట్లుంటుంది. ఇవాళ కొంచెం.. రేపు కొంచెం.. ఎల్లుండి కొంచెం. అలా అలా మీ రుణం పూర్తిగా తీరిపోతుంది. ఆ తరువాత నారుణం మీలో పెరిగిపోతుందనుకోండి. ఆఫ్‌కోర్స్ ఫర్వాలేదు. కమాన్..." అంటూనే ఆమె దగ్గరగా వచ్చి బలంగా చెయ్యి పట్టుకొని తన వక్షం మీదకు లాక్కున్నాడు. "వదలండి ప్లీజ్!" అంటున్నా వినిపించుకునే స్థితిలో లేడు. అన్ని తలుపులూ వేసి ఉన్నందున ఆమె కేక కూడా ఎవరికీ వినిపించే అవకాశం లేదు. ఇళ్ళు కూడా అక్కడొకటి, అక్కడొకటిగా దూరదూరంగా ఉన్నాయి. ఆ వెంటనే ఆమెను తన బెడ్ మీదకు బలంగా లాక్కుని, కుక్కిన పేనులా చేసి సహజ ప్రతాపంతో తన తాపాన్ని చల్లార్చుకున్నాడు శ్రీనివాస్ ఏమాత్రం మొహమాటపడకుండా.

(ముగింపు పైవారం)

# సంఘానికి సంకెళ్ళు

*(గత సంచిక తరువాయి)*


**అప్పటికి 9 గంటలు దాటింది. ఆమె మనస్సు మొద్దుబారిపోయింది. ఏం చేయాలో తెలియని స్థితి. ఎలాగోలా ఓపిక తెచ్చుకొని లేచి ఇంటి గేటు దాటి బయటకు వస్తూండగా వాచ్‌మన్ భోజనం క్యారియర్‌తోపాటు సారాబాటిల్స్‌తో లోపలికి వెళ్తూ కనిపించాడు. మసకచీకటిలో అతను కూడా ఆమెను చూశాడు. అతను ఆమెను పెద్దగా పట్టించుకోలేదు. ఆమె ఆశ్చర్యపోయింది.**

నిద్రపోతున్న లోకాన్ని తట్టిలేపే శక్తిలేక, శోక ముద్రతో, చినిగిన చీరతో, నలిగిన జాకెట్టుతో, రేగిన జుట్టుతో, గోటినొక్కులతో, నోటి మాటరాక వణుకుతున్న పెదవులతో, తొట్రుపాటుతో, వీధి దీపాల వెలుగులో, తడబడుతున్న నడకతో ఎలాగోలా ఇల్లు చేరింది సుధారాణి.

కూతురు ఎంతకూ రాకపోతే, కారణం తెలియక, తల్లడిల్లిన ఆమె తండ్రి పురుషోత్తం గారు, పాపం మాటకూడా లేని ఆ ముసలి తండ్రి, ఆమె రాకతో ఊరడిల్లినా, ఆమె వదనంలో లోపించిన జీవకళను చూసి, స్రవించే కన్నీటితో భయంకరంగా మూగబోయిన మనసుతో, నీరసించిన గుండెతో ఏమేమో ఊహించుకుంటూనే, గుడ్లు తేలవేసి, ఈ పాడు లోకంలో తనలాంటి వాళ్ళకు స్థానం లేదన్నట్లుగా, ఊపిరి వదలి నేలకొరిగాడు.

క్షణాల్లో జరిగిన ఈ సంఘటనతో షాక్ అయింది. కుమిలి కుమిలి పెద్ద పెట్టున ఏడ్చింది. ఒకవైపు శీలం కోల్పోయిన వ్యధ, మరోవైపు ఆత్మీయుడైన తండ్రి మరణం ఆమెను కుదిపేస్తున్నయ్. ఆమె రోదనతో చేరిన ఇరుగు పొరుగుల ఊరడింపు మాటలతో క్షణ కాలం శాంతించింది. పొరుగూరులో ఉన్న తమ్ముడ్ని పిలిపించి, తండ్రికి జరిపించవలసిన దహన సంస్కారాలను జరిపించింది. కావాల్సిన బంధు మిత్రులు అందరూ వచ్చి సానుభూతి వాక్యాలు పలికి వెళ్ళారు. ఎంత ఆపుకుందామనుకున్నా దుఃఖం ఆగడం లేదు. దానికి తోడుగా తనకు జరిగిన అవమానం అనుక్షణం దహించి వేస్తోంది.

"నాన్నా వెళ్ళిపోయావా? నన్ను గురించి ఏం తెలుసుకోకుండానే వెళ్ళిపోయావా? కాదు. తెలిసే వెళ్ళి



**షణ్ముఖశ్రీ**

పోయావ్. లేకపోతే మరి కొన్నాళ్ళుండే వాడివే నాన్నా!" అంటూ తండ్రి చిత్రపటం ముందు కూర్చొని విలపిస్తున్న సుధారాణి దగ్గరకు ఆమె తమ్ముడు గోపీ పరుగున వచ్చాడు.

"అక్కా! అయిపోయిందాన్ని గురించి ఏడ్చి ఏం లాభం? పోయిన నాన్న తిరిగి రాలేడు కదా! ఊరుకో! నాకు ధైర్యం చెప్పాల్సింది పోయి, నాకన్నా పెద్దదానివి నువ్వే ఇలా ఇదయిపోతే ఎలా?" అంటూ ఆమెను అమాయకంగా ఊరడించసాగాడు.

అతనికేం తెలుసు అక్క బతుకు బండలైన సంగతి. ఆమె కేవలం తండ్రి పోయినందుకే బాధపడుతున్న దనుకుంటున్నాడు.

"నువ్వు చెప్పింది నిజం బాబూ! నాన్నే కాదు. పోయినవేవీ తిరిగి రానే రావు. నువ్వు ఇవేం పట్టించుకోకు. శ్రద్ధగా చదువుకో. నీకో దారి చూపిస్తే నాకదే పదివేలు. నీకోసమేరా నా శ్రమంతా." తమ్ముడి మాటలతో ఈ లోకంలోకి వచ్చి నింపాదిగా ఊహల్లోంచి ఊపిరి తీసుకుంటున్న సుధారాణి అన్నది.

"ఏం చదువో ఏమిటో! అక్కా నిన్ను ఒక్కదాన్నీ వదలి నాకు ఊరెళ్ళాలనిపించడం లేదు. కొన్నాళ్ళయ్యాక వెళ్తాను. ఇప్పుడేమీ పరీక్షల హడావిడిలేదు. న్నా మనసేం బాగలేదక్కా." అన్నాడు గోపీ జాలిగా చూస్తూ.

"అలాగే బాబూ! అలాగే చెయ్యి. నాక్కూడా ఈ ఉద్యోగం చేయాలని లేదు. వస్తే నేనూ నీతో పాటే వస్తాను. ఇద్దరం ఒకే ఊళ్ళో ఉందాం. అక్కడేదన్నా ఉద్యోగం దొరక్కపోదు." అంది తను ఇంకా అతని దగ్గర ఆ ఉద్యోగంలో ఉండడం అవమానకరంగా భావించి.

"వెరీగుడ్ అక్కా! నాక్కావాల్సిందీ అదే. మనింటికొచ్చిన చుట్టాలందరూ అదేమాట అన్నారు కూడా!" అన్నాడు గోపి.

"అంతే లేరా! గోపీ! అంతేలే! అలాగే చేద్దాం!" అంది కళ్ళు తుడుచుకుంటూ సుధారాణి.

"అక్కా నేవెళ్ళి కావాల్సిన సరుకులూ, కూరలూ తెస్తా" అంటూ సైకిల్ తీసుకుని బయటకు కదిలాడు గోపీ.

సుధారాణి కూడా స్నానం చేసి, వంట ప్రయత్నం చేయాలని లోపలికెళ్ళింది.

* * *

శ్రీనివాస్ వేగంగా తన కారును డ్రైవ్ చేసుకుంటూ పోతున్నాడు. గోపీ కూడా అంతకన్నా వేగంగానే సైకిల్ తొక్కుతూ ఎదురయ్యాడు. శ్రీనివాస్ వెంటనే అతని సైకిల్‌కు సైడివ్వబోయి, పక్కకు తిప్పాడు. అంతే అదే సమయంలో అటు వేగంగా వచ్చిన లారీ శ్రీనివాస్ కారును పచ్చడి చేసింది. చుట్టూ జనం చేరారు. శ్రీనివాస్ నెత్తుటి మడుగులో చచ్చిపడి ఉన్నాడు. జనంతోపాటు గోపీ కూడా శవాన్ని దగ్గరగా వెళ్ళి చూశాడు. క్షణాల మీద జరిగిన ఆ ప్రమాదానికి అతను చలించిపోయాడు. అప్రయత్నంగానే అశ్రువులు రాల్చాడు. తనకు సైడివ్వబోయి, తన ప్రాణాన్ని కాపాడబోయి, అతని ప్రాణాన్ని తీసుకున్న ఆ శ్రీనివాస్‌ను చూడగానే చెప్పలేనంత వ్యథ, సానుభూతి కలిగాయి గోపీకి. "బ్యాంకులో పనిచేసే శ్రీనివాస్ కదూ! పాపం. పెళ్ళయి కూడా రెండేళ్ళు కాలేదు. అప్పుడే ఆ ఇల్లాలికి పసుపు కుంకాలు చెల్లాయి." అతని పరిచయస్థులు ఎవరో ఆ గుంపులోంచి అంటున్నారు. ఆ మాటకు గోపీ మనసు ముక్కలైంది. అక్కడ క్షణం కూడా నిలువ బుద్ధి కాలేదు. వెంటనే ఇంటికి వెళ్ళిపోయాడు. కాళీ సంచితో తిరిగి వచ్చిన గోపీని చూసి "ఏమైందిరా? అప్పుడే వచ్చేశావ్. కూరలవీ ఏవీ?" అంది సుధారాణి. తడి కన్నులతో జరిగింది చెప్పాడు గోపి. "ఎవరో శ్రీనివాస్‌ట. బ్యాంక్ ఉద్యోగిట!" అక్కడెవరో అన్నారు అని కూడా అన్నాడు.



## విడాకులు తీసుకున్న ఇమ్రాన్ దంపతులు

పాకిస్తాన్ మాజీ స్టార్ ఆటగాడు ఇమ్రాన్ ఖాన్ తన భార్య జెమీమా గోల్డ్‌స్మిత్‌తో విడిపోయాడు. తొమ్మిదేళ్ళ క్రితం ముడివడిన వీరి వివాహ బంధం దంపతుల మధ్య ఏర్పడిన మనస్పర్థల వల్లే విడిపోయిందని ఇమ్రాన్ సన్నిహితులు చెబుతున్నా, ఆ వచ్చిన మనస్పర్థలు బ్రిటన్ నటుడు హూ గ్రాంట్‌తో జెమీమా చెట్టాపట్టాలేసుకు తిరగడం వల్లనే అన్నది బహిరంగ రహస్యంగా కనిపిస్తోంది. అయితే తామిద్దరమూ ఇష్టపూర్వకంగానే విడిపోతున్నట్లు ఇమ్రాన్‌ఖాన్ ప్రకటించాడు. వీరికి ఇద్దరు సంతానం.

సుధారాణి ఒక్కసారిగా నివ్వెరపోయింది. ఆమెలో అంతకు ముందు వరకూ అతనిపై సాగుతున్న పగ, ద్వేషం అన్నీ చల్లారాయి. మనసు మాటున దాగి వున్న మానవత్వం ఒక్కసారిగా పెల్లుబికింది. ఒక్క పెట్టున దుఃఖం కూడా వచ్చింది. ఆమె ఏమైతే జరగకూడదని అనుకున్నదో అదే జరిగినందుకు తమాయించుకోలేక పోతున్నది. కేవలం తన స్నేహితురాలి పసుపు కుంకాలకు భంగం కలగ కూడదనే ఆమె అతనిపై ప్రతీకారం తీర్చుకుందుకు ఉద్యమించలేదు. లేకపోతే ఒకానొక సందర్భంలో శ్రీనివాస్‌ను హత్య చేయాలనుకుంది. అలాకాక పోయినా అతనిపై రేప్ కేసు పెట్టి జైలుకు పంపించాలనుకుంది. అయితే దీని వలన కూడా తన స్నేహితురాలి పరువు పోతుందని తలచినందున ఆ నిర్ణయాన్ని కూడా మార్చుకుంది. కానీ, ఇప్పుడు జరిగిన దాన్ని బట్టి ఆలోచిస్తే దేవుడనే వాడున్నాడనీ, విధి అనేది ఒకటుందనీ, ఎప్పటికైనా ఈ రెండూ న్యాయాన్యాయాల్ని బేరీజు వేస్తుంటాయని తెలుసుకుంది. లేకపోతే ఇలా జరుగుతుందని ఎవరైనా ఊహించగలరా అనుకుంది. ఎంత ఘోరం జరిగిపోయింది. "శశిరేఖా నిన్ను నేనెలా ఓదార్చగలను. నువ్వెక్కడున్నావో తెలీదు. ఎప్పుడొస్తావో తెలీదు. ఇప్పుడు ఇక రాకుండా ఉండవుగా. నీకీ పరిస్థితుల్లో ఎలా సాయం చేయగలను? నేనేం చేయాలి?" అంటూ పరిపరివిధాలుగా విలపించసాగింది సుధారాణి.

"వాళ్ళు నీకు ముందే తెలుసా అక్కా!" నివ్వెరపోయి అడిగాడు గోపి.

"నాకు ఉద్యోగం ఇప్పించిందే ఆ శ్రీనివాస్ గారురా! వాళ్ళావిడ శశిరేఖ నా స్నేహితురాలురా. వాళ్ళే గనుక ఆదుకోకపోతే మనం ఈ పాటికి ఎలా ఉండేవాళ్ళమో! నీ చదువు

సజావుగా సాగడానికి, ఈ సంసారం సరీగా నడవడానికీ వాళ్ళిప్పించిన ఉద్యోగమేరా ఆధారం. వాళ్ళకు ఎప్పటికీ కృతజ్ఞులమై ఉండాల్సిందేరా! ఒకసారి నన్ను అక్కడికి తీసుకెళ్ళరా! నిన్ను కాపాడిన ఆ శ్రీనివాస్‌ను ఆఖరిసారిగా చూడాలి. నా ఫ్రెండ్‌ను పరామర్శించాలి. శశిరేఖా నువ్విప్పుడైనా వచ్చేవుంటావు కదూ!... అరేయ్ గోపీ! శశి కన్నీటిలో నా కన్నీటిని కలపాలి పదరా!" అంటూ ఆవేదన ఆపుకోలేక తొందర చేస్తున్న సుధారాణిని చూస్తూ ఆశ్చర్యపోయాడు గోపీ.

అలా అన్నదే కానీ మళ్ళీ ఆలోచించింది సుధారాణి. ఆనాటి దృశ్యం కళ్ళముందు కదిలింది. తను బయటకు వెళ్తుండగా తనని వాచ్‌మన్ చూశాడు. ఇప్పుడు తను అక్కడకు వెళ్తే అతను తనని అవమానంగా చూస్తాడు. అది తను భరించలేదు. అంతేకాదు. ఆ శశిరేఖ ఎప్పటికి వస్తుందో! శ్రీనివాస్ ఆనాడు ప్రవర్తించిన తీరు చూస్తుంటే వాళ్ళిద్దరి మధ్యా భేదాభిప్రాయాలు వచ్చాయేమో అన్న అనుమానం కలుగుతుంది. అందువలన మనసులోనే తన సానుభూతిని వ్యక్తపరచి ఊరుకోవడమే మంచిదనిపించింది సుధారాణికి.

"సరే! పద! అక్కా వెళదాం!" అన్నాడు గోపీ తొందర చేస్తూ.

"నువ్వెళ్ళరా! ఇదుగో అడ్రసు. శశిరేఖ వచ్చినట్లయితే నువ్వొచ్చి ఆ విషయం చెప్పు. అప్పుడు నేను వస్తా!" అంది ఒక్కసారిగా ఉలిక్కిపడిన సుధారాణి ఈ ప్రపంచంలోకి వచ్చి.

"ఆ! అన్నట్లు! ఒక పూల దండకొని తీసుకువెళ్ళి ఆయన శవం మీద వేసి నమస్కారం చేసిరా! ఎంతయినా నీకు ప్రాణభిక్ష పెట్టిన మహానుభావుడు కదా! నాకేమో ఉద్యోగదాత..." ఇంకా ఏమో అనబోయి ఆగింది సుధారాణి.

గోపీ ఈసారి సైకిలు ఇంట్లోనే పెట్టి వెళ్ళాడు.

* * *

గోపీ వెళ్ళాక సుధారాణి ఒక్కతే గదిలో పడుకొని ఆలోచిస్తోంది. వెంటవెంటనే తన జీవితంలో జరుగుతున్న దారుణాలకు తట్టుకోలేకపోతోంది. ఎలాగైనా శశిరేఖ జీవితంలో వెలుగు నింపాలన్నదే ఆమె ఆలోచన. ఆమెను తిరిగి వివాహానికి ప్రోత్సహించాలి. ముత్తయిదువుగా ఆమెను చూడాలన్నదే సుధారాణి కోరిక. పసుపు కుంకాలులేని ఆమె ముఖం చూడడం ఆమె కిష్టం లేదు. ఒక రకంగా అక్కడికి వెళ్ళకపోవడానికిగల కారణాల్లో ఇదొకటి కూడా ముఖ్యమైనదే. ఆమె వెంటనే వివాహానికి ఇష్టపడుతుందా? పడితే భర్త పోయిన ఆడదాన్ని చేసుకుందుకు ఎవరు ముందుకు వస్తారు. మగవాళ్ళకయితే ఎన్ని పెళ్ళిళ్ళయినా అవుతాయ్. ఆడవాళ్ళ విషయంలో అలా కాదుగా! ఆది నుంచీ ఒకే పెళ్ళి, ఒకే మొగుడు. అయితే మధ్య కాలంలో వచ్చిన కొందరు సంస్కర్తల పుణ్యమా అని చాలా వరకు చాలా మంది మారిపోయారు. మారుతున్నారు. పాతకాలపు సిద్ధాంతాలు దాదాపుగా అన్నీ సిగ్గుపడి పారిపోతున్నాయ్. పోవాలి మరి. లేకపోతే ఈ కాలం వాళ్ళంతా అల్లాడిపోతారు. కాలానుగుణంగా వచ్చిన మార్పుల వలన శశిరేఖ కూడా తన మాట ఒప్పుకు తీరుతుంది. ముందుగా తనపై రోత పుట్టే విధంగా మధుపాదంతో మాట్లాడడం. ఆ తరువాత శశిరేఖను ఒప్పించి మధుపాదంతో వివాహం జరిపించడం. ఏమిటో నా పిచ్చిగానీ ఇలా ఎందుకు జరుగుతుంది? తనని ప్రేమించిన వాడు తననే చేసుకుంటాడు గానీ, ఆమెనెందుకు చేసుకుంటాడు. తను తన స్నేహితురాలి పట్ల ఉన్న అభిమానంతో అలా ఊహిస్తోంది అంతే. అతను ఆమెను చేసుకోనంటే బలవంతం చేయలేదు కదా!

తను ప్రేమను త్యాగం చేయాలనుకున్నా, అతను త్యాగం చేయడానికి సిద్ధపడతాడా? ఏమో! చెడిపోయిన ఆడదాన్ని చేసుకోకుండా తప్పించిందని అనుకోవచ్చుగా! అలా అని చేసుకోవచ్చుగా! చేసుకోవచ్చు. చేసుకోవాలంటే మరింకెవరినన్నా చేసుకుంటారు గానీ దేశంలో ఆడపిల్లలే కరువైనట్లు విధవరాలిని చేసుకొని విహార యాత్రకెళతారా ఎవరైనా? మధుపాదం మాత్రం అలాంటివాడు కాదు. నిదానస్థుడు. మంచివాడు. త్యాగబుద్ధి కలవాడు. కనుకనే తను ఓ ప్రయత్నం చేయాలనుకున్నది. అతనికి నిజం తెలిస్తే అప్‌సెట్ అవుతాడు. ఎప్పటికైనా తెలియకపోదు. అప్పుడు తన జీవితమే కాకుండా, అతని జీవితం కూడా నరకమౌతుంది. అందువలన తను అతన్ని వివాహం చేసుకునేకన్నా, తన స్నేహితురాలు శశిరేఖను చేసుకోమని చెప్పడం సమంజసంగా ఉంటుంది. ఈ విధంగా శశిరేఖకు తను సహాయం చేసినట్లవుతుంది. అందుకేగా ఆనాడు మధుపాదం తన దగ్గరకు వచ్చినప్పుడే పదేపదే ఆ విధంగా తనపై పూర్తిగా అసహ్యం కలిగేలా మాట్లాడింది. ఈపాటికే అతను తనమీద విరక్తి కలిగి ఆశ వదులుకోనుంటాడు. అని అనుకుంటుండగా గోపీ వచ్చాడు. అప్పటికి బాగా పొద్దుపోయింది. పడుకుందామన్న ప్రయత్నం విరమించుకొని లేచి కూర్చుంది సుధారాణి.

"శశిరేఖ వచ్చిందా? శ్రీనివాస్‌కు దహన సంస్కారాలు అయ్యాయా!" అడిగింది ఆదుర్దాగా.

### గురుదేవో మహేశ్వరః

## మీ సమస్యలకు పరిష్కారాలు

**వేమనారాధ్యస్వామి**

**"ఆర్థిక ఇబ్బందులు, మానసిక అశాంతి, చిక్కు సమస్య పరిష్కారం" చేసే పనిలో ఎదుగుదల ఉందా? ప్రమోషన్ యోగం ఉందా? - సురేందర్‌నాథ్, కరీంనగర్**

ఆర్థిక ఇబ్బందులూ, మానసిక అశాంతి, చిక్కు సమస్యలు అన్నీ 2005 ఫిబ్రవరి 12వ తేదీ తరువాత నుంచి పరిష్కారం అయ్యే అవకాశాలు ఎక్కువ. ఈలోగా మీ ఇష్టదేవతా ప్రార్థన చేసుకుంటుండండి. దైవానుగ్రహము వలన మనశ్శాంతి కలుగుతుంది.

ఈ శీర్షికకు మీ వ్యక్తిగత ప్రశ్నలను పంపేవారు మీ పేరు, పుట్టిన తేదీ, సమయం, ఏ ఊళ్ళో పుట్టినదీ, మీ నక్షత్రం (ఎన్నో పాదమో), మీ చిరునామా, వగైరా వివరాలను పంపండి. మీ పేరును ప్రచురించవద్దని కోరేవారు ఆ విషయం తెలియచేయండి. విద్య, ఉద్యోగం, వివాహం, ఆర్థిక పరిస్థితులు, ప్రమోషన్, ఆరోగ్యం, ధనయోగం, స్థానచలనం, గృహనిర్మాణం వంటి ప్రశ్నలను పంపవచ్చు. సమాధానాలు ప్రియదత్త వారపత్రికలో మాత్రమే ప్రచురింపబడుతాయి. వీటిపై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలకు అవకాశం లేదు. - ఎడిటర్



## ఈ జంట కలిసేనా?

షారూక్‌ఖాన్, ఐశ్వర్యారాయ్ మధ్య పచ్చగడ్డేస్తే భగ్గుమంటుందంటూ వస్తున్న పుకార్లను పటాపంచలు చేస్తూ వాళ్ళిద్దరూ కలిసి ప్రముఖ ఉక్కు వ్యాపారి కూతురి పెళ్ళిలో నృత్య ప్రదర్శన చేశారు. వాళ్ళిద్దరి నృత్యప్రదర్శన చూసి జోడీ సూపరంటూ అందరూ మెచ్చుకోవడం విశేషం. సినిమాల్లో జంటగా చేయడానికి ఇంత కాలం విముఖత చూపిన వీరిద్దరూ స్టేజ్ పైన ఒక్కటిగా నటించడంతో త్వరలోనే వీరిద్దరి కాంబినేషన్‌లో సినిమా రావచ్చని ఊహాగానాలు బయలుదేరాయి. చూద్దాం ఏం జరుగుతుందో!

"అమె రాలేదు. ఆమెను గురించి ఎవరూ పెదవి విప్పడం లేదు. ఆయన దహన సంస్కారాలు ఆయన తమ్ముడెవరో చూస్తున్నాడు. శ్రీనివాస్ బాడీని ఇంతకు ముందే పోలీసులు అప్పగించారు. యాక్సిడెంట్ కేసు కదా! దహన సంస్కారాలు రేపు చేస్తారట. సరే నీకు విషయం చెబుదామని వచ్చాను. నీవు కంగారు పడుతుంటావు కదా! మరినే వెళ్ళిరానా?" అన్నాడు గోపి.

"ఇంకా ఇప్పుడేం వెళ్తావులే! రేపు వెళ్దువుగాని పడుకో. శశిరేఖ ఎందుకు రాలేదబ్బా! సరేలే. రేపాలోచిద్దాం. పోయి పడుకో!" అంటూ తనూ పడుకుంది.

గోపీ తలుపు గడియవేసి వచ్చి పక్కమీద వాలాడు. అప్పటికి రాత్రి 2 గంటలు అయింది. అతనికి నిద్ర రావడం లేదు. అంతా అయోమయంగా ఉంది. తను వచ్చినప్పట్నుంచీ అక్క అదో మాదిరిగా ఉంటోంది. ఎమన్నా అడిగితే మాటిమాటికి తనకు ఉద్యోగం ఇచ్చిన వాళ్ళనే పొగుడుతోంది. కేవలం నాన్న పోయాడన్న దిగులు కన్నా ఇంకేదో ఆమెను పట్టి పీడిస్తోంది. అదేమిటో తెలుసుకోవాలి. అది తెలియాలంటే ముందుగా ఆ శశిరేఖను గూర్చిన సమాచారం తెలుసుకోవాలి. ఏమైనా తన అక్క మనసు కుదుటపడేవరకూ తను ఊరుకు వెళ్ళకూడదనే నిశ్చయానికి వచ్చాడు. వద్దనుకున్నా మళ్ళీ మళ్ళీ ఆ యాక్సిడెంట్ కళ్ళముందు మెదులుతోంది. తను అంత స్పీడుగా సైకిల్‌తో ఎదురు రావడం తప్పేకదా! ట్రాఫిక్ రూల్స్‌ను పాటించకపోవడం మానవ తప్పిదం కాదా! అందరికీ అర్జంటే. అందరికీ ఆలోచనలు ఉంటాయి. అందరికీ సుఖాల తొందరలూ, బాధల గందర గోళాలూ ఉంటాయి. అలాగని ఇతరుల ప్రాణాల్ని తీసే హక్కు వీళ్ళకెక్కడిది? ఇప్పుడు జరిగిందేమిటి? తమ జీవితంలో వెలుగును ప్రసాదించిన ఆ కుటుంబాన్ని చీకట్లో చూడాల్సి వచ్చింది కదా! ఇది ఎవరికైనా ఎంత బాధాకరం. అసలీ ట్రాఫిక్ రూల్స్‌ను గురించి ఎవరూ శ్రద్ధ తీసుకోవడం లేదు. తను చదువు పూర్తయ్యాక ఈ డిపార్టుమెంట్‌లో చేరి సరియైన సంస్కరణలను ప్రవేశపెడ్తాను. ముందు ఆ శశి రేఖ విషయం తెలుసుకొని అక్క జీవితాన్ని సంస్కరించాలి. అనుకుంటూ, కీచురాళ్ళ చప్పుడులో కిక్కురుమనకుండా పడుకున్నాడు గోపీ.

* * *

"ఐయామ్ విల్లింగ్ టూ మ్యారీ యూ!" అంటూ ఉత్సాహంగా వచ్చిన మధుపాదాన్ని చూసి ఆశ్చర్యపోయింది సుధారాణి. క్షణమాలోచించింది. అయితే ఆనాటి తన మాటలకు ఇతనికి అసహ్యం కలగలేదన్న మాట. అయినా ఆఖరిసారిగా ఇంకో మాట అని చూద్దాం- అనుకుంది.

"నెల తప్పిన నెలతను." నిజం బయటపెట్టినదానిలా అనేసింది. ఇంకొంచెం పరీక్షించాలని.

"వెన్నెల తప్పని వసంతానివి కూడా!" అంటూ ఆమె దగ్గరగా వచ్చి, ఆమె నున్నని చెక్కిళ్ళపై తన ఎర్రని చేతులతో, ముద్దు ముద్దుగా నిమిరాడు.

ఇదంతా కలా నిజమా అన్న భ్రాంతి కలిగింది సుధారాణికి.

లోపల్నుంచి ఇదంతా గమనిస్తున్నాడు గోపీ చాలా ఆనందంగా.

"పొద్దున్నే వచ్చి ఏమిటిదంతా!" అంది సుధారాణి ఇక లాభం లేదనుకొని.

"సాయంత్రం దాకా ఆగలేక." ఉత్సాహంగా అన్నాడు మధుపాదం.

"ఏమిటో అంత తొందర. ఎందుకో!" అంది.

"మా పేరెంట్స్ మన మ్యారేజ్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అది చెబుదామనే వచ్చాను." అన్నాడు ఉప్పొంగిపోతూ.

లోపల్నుంచి గోపీ వస్తూనే

"కంగ్రాచ్యులేషన్స్ అక్కా! ఇదంతా ముందుగా నాకెందుకు చెప్పలేదు." అన్నాడు మురిసిపోతూ.

"మా తమ్ముడు గోపీ!" అంటూ పరిచయం చేసింది సుధారాణి.

"మాట్లాడుతుండండి కాఫీలు తీసుకొస్తాను." అంటూ లోపలికెళ్ళబోతుండగా కాఫీ కప్పుల ట్రేతో ఎదురొచ్చిన శశిరేఖను చూసి నిర్ఘాంతపోయింది. నోటమాట రాలేదు సుధారాణికి.

"ఆశ్చర్యపోకు సుధారాణీ! నీకు జరిగిన అన్యాయం నాకు తెలీదనుకోకు. నాకేదో సాయంచేద్దామన్న ఆలోచనతో మీ ప్రేమ బంధాన్ని తెంచుకోకు. నా మొగుడు

నువ్వనుకున్నంత మంచివాడు కాడు. నీ ఆర్థిక పరిస్థితి చూసి నీకు ఉద్యోగం ఇప్పించాలను కున్నానే కానీ, నిన్ను నా స్నేహితురాలివన్న గౌరవంకూడా లేకుండా అందరిలానే బలా త్కరిస్తాడనుకోలేదు. మా పెళ్ళయ్యాక మారా డనుకున్నాను. కానీ మారలేదని తెలిసింది. నన్ను కూడా బలాత్కరించడం వల్లనే నేను అతన్ని చేసుకోవాల్సివచ్చింది. నిజం నలుగురికీ తెలిసిపోయిందని తెలిసి భయపడి చేసు కున్నాడు. అంతే. పరమ దుర్మార్గుడు. మీ తమ్ముడు నాకు చెప్పినట్లు, అతన్ని రక్షించ బోయి, తానా యాక్సిడెంట్ చేసుకోలేదు. తాగిన మైకంలో అలా చచ్చాడు. ఛీ! వాడ్ని వదిలెయ్. వాడి మాట ఎత్తకు. వాడికన్నా ఈ మధుపాదం వెయ్యిరెట్లు నయం. నీ విషయం తెలిసి కూడా నిండు హృదయంతో స్వీకరి స్తున్నాడు. చల్లారిపోకుండానే ముందు కాఫీలు తాగండి. హేపీగా దంపతులు కండి." అంటూ సుధారాణికి, మధుపాదానికి, గోపీకి కాఫీలు ఇచ్చి తనూ ఓ కప్పు అందుకుని నింపాదిగా తాగుతోంది. అందరూ కాఫీలు, తాగడం పూర్తయింది. "అవునూ! ఇదంతా నీకెలా తెలిసింది." అడిగింది సుధారాణి విస్తుపోతూ. "మా వాచ్‌మన్ అంతా చెప్పాడు. అయ్యగారికి ఆడగాలి ఎక్కువని తెలిసినా, నీక్కూడా ఇలాగే జరిగి ఉంటుందనుకోలేదన్నాడు. నువ్వు మా ఇంటి కొచ్చి వెళ్తున్నప్పుడు ఆ రాత్రి నీ వాలకం చూస్తే ఏదన్నా జరగరానిది జరిగుండొచ్చని అనుకున్నాట్ట ఆ తరువాత. నిన్ను అందుకే పలకరించే ధైర్యం లేక లోపలికి వెళ్ళాట్ట. అక్కడి వాతావరణం చూశాక అతని అనుమానం నిజం అయిందిట. ఇదంతా కాదు. ఒకనాడు నా మొగుడే తాగి ఇదంతా వాగాడు. సరేనా ఇక మిగతా విషయాలంటావ్. మీ తమ్ముడు అందర్నీ ఆరా తీసి నా దగ్గరకొచ్చి అన్ని విషయాలూ చెప్పాడు. మేమిద్దరం కలిసి మిమ్మల్ని కులాసాగా కలపాలని ఇలా చేశాం." అంది శశిరేఖ ఎంతో ప్రశాంతంగా. క్షణకాలం ఏం మాట్లాడాలో తోచని సుధారాణి మాటిమాటికీ శశిరేఖ అప్పటికీ ధరించే ఉన్న అలంకారాల వైపే చూడసాగింది వింతగా. ఏదో ఆచార భంగమైనట్లు.

"ఏమిటే వింతగా చూస్తున్నావ్. మొగుడు చచ్చిన దానికి ఈ మోజులూ, ఈ గాజులూ, ఈ బొట్టూ ఏమిటా అనా! ఇంకా ఏం మొగుడూ మొద్దులూ. వాడు చావక ముందే వాడికి విడాకులు ఇచ్చా. విడాకులందుకున్న తరువాతనే నా మొగుడు చచ్చాడు. చచ్చిన విడాకుల మొగుడి గౌరవార్థం ఇవన్నీ ఎవరైనా తీస్తారా? ఇటువంటి వెధవల్ని భర్తలనీ, పతియే ప్రత్యక్ష దైవమనీ భావించి వాళ్ళు చెప్పినట్లుగా విని ప్రత్యక్ష నరకాన్ని అనుభవిస్తూ పడుండే భార్యలు మాత్రమే వీటన్నిటినీ తీసేసి విధవల్లా బతకాలి కానీ, నేను కాదు. వాళ్ళే అసలైన విధవలు. అటువంటి వాళ్ళకు పసుపుకుంకా లున్నా, మంగళ సూత్రాలున్నా, గాజులున్నా, మోజులున్నా, తల్లో సన్నజాజులున్నా, ఏం లాభం లేదు. ఇలాంటి వాళ్ళంతా పతివ్రతలు కారు. నాథుడున్నా లేని అనాథలు. అందుకే అవన్నీ వాళ్ళకు అనవసరం. అతను పోయాడు గనుకనే ఇవన్నీ ఇలాగే ఉంచు కున్నాను. నేను విడాకులిచ్చిన తరువాత కూడా అతను ఇంకా ఉన్నట్లయితే ఇవన్నీ తీసేసేదాన్నే నిజంగా. సందేహం లేదు." అంది ఆవేశం నిండిన స్వరంతో శశిరేఖ.


"పోయిన దుర్మార్గుడైన భర్త మీద గౌరవంకన్నా, ఒకసారి చేసుకున్న పెళ్ళీ, మంగళ సూత్రాలూ, పువ్వులూ, గాజులూ, పసుపు కుంకాలే ఎంతో పవిత్రమైనవని వాటిని అంటిపెట్టుకొని నువ్వూ, కులమతాల అడ్డు గోడలు కూల్చి వర్ణాంతర వివాహం చేసుకున్న తల్లి తండ్రులకు పుట్టి, అనుకోకుండా కోల్పోయిన నా శీలం కన్నా పవిత్రప్రేమే గొప్పదని తెలుసుకొని నన్ను వివాహం చేసుకోవడానికి ముందుకు వచ్చిన మధుపాదం, నిజమైన సంస్కర్తలుగా సంఘానికి సంకెళ్ళు వేసి సత్యానికి స్వాగతం పలుకుతూ వాకిళ్ళు తెరిచారు. నేనిలా వివాహం చేసుకుంటున్నానే, నా స్నేహితురాలు శశిరేఖ బతుకు ఇలా అయిందే అని ఇప్పుడు నేను అనుకోవడంలేదు. భావావేశంలో నువ్విచ్చిన సందేశంలోని సారాన్ని గ్రహించాను. ఇప్పుడు నాకు నిజంగా తృప్తిగా ఉంది." అంది సంతోషంగా సుధారాణి.

"ఈ శుభ సందర్భంలో అందరం కలసి సహపంక్తి భోజనశాలకు వెళ్దాం పదండి!" అన్నాడు గోపీ హుషారుగా.

"ఓహో! హోటలుకా!" అన్నాడు మధుపాదం.

కిలకిలా నవ్వుకుంటూ అందరూ బయటకు నడిచారు.

**(అయిపోయింది)**



## జాకీచాన్‌తో లారాదత్తా!

హాలీవుడ్ నటుడు జాకీచాన్‌తో నటించే అవకాశమొచ్చిందని తబ్బిబ్బవుతూ చెప్పింది లారాదత్తా! 'ది రైజింగ్' సినిమా నిర్మాతే ఈ సినిమాని కూడా నిర్మిస్తున్నాడట. హాలీవుడ్‌లో నటించే అవకాశం ఇలా తీరినందుకు లారాదత్తా ఆనంద సాగరంలో మునిగి తేలుతోంది, ఈ సంగతి ప్రియాంకకి తెలిస్తే ఎంత మండిపడిపోతుంటుందో ఊహించుకుంటూనే!